జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 13 ఆగస్టు 2026 పేజీలు:12





## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే

02



# రూ.6 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు!

- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం: ఎమ్మెల్యే సామెల్
- రూ.29 కోట్లతో కోర్టు భవనానికి కృషి - ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి చర్యలు
- త్వరలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం
- 3 వేల ఎకరాల సీలింగ్ భూమి.. 2 వేల మంది రైతులకు! - నూతనకల్, మద్దిరాల మండలాల్లో భూముల పంపిణీకి ఏర్పాట్లు - 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల స్థలంతో పాటు కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలన

02



# రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం



- రామాపురంఈకే పేట తండా వరకు రోడ్డు ఫార్మేషన్ పనులు పూర్తి
- బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు.

నడిగూడెం, ఆగస్టు 13, ప్రజా జ్యోతి:

మండలంలోని రామాపురం నుంచి ఈకే పేట తండా వరకు రోడ్డు నిర్మాణ పనులు గత నెల రోజులుగా ముమ్మరంగా కొనసాగు తున్నాయి.

మిగతా 2 లో

# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు....

## - జిల్లా కలెక్టర్



-పంట మార్పిడితో అధిక లాభాలు
-వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలి -రైతులతో మాట మంతిలో మాట్లాడుతున్న కలెక్టర్

హుజూర్ నగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

ఉద్యానవన పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందు పవర్ అన్నారు. బుధవారం హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురంలో ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ )తన వ్యవసాయ క్షేత్రంలో 5 ఎకరాలలో గత 6 ఏళ్ల క్రితం వేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు.

మిగతా 2 లో

# ఉద్యోగుల వేతనాల్లో 'కోత' సరే.. చికిత్సలు పొందే మార్గమేది సారూ....!



- హెల్త్ కార్డులు డౌన్లోడ్ కావట్లేదు..
వైద్యం అందడం లేదు - ఐ ఇ ఎస్ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్

2లో..

# రూ.6 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు!

మొదటిపేజీ తరువాయి

**తుంగతుర్తి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని మల్లన్న గుట్టలపై గిడ్డంగుల సంస్థల ఆధ్వర్యంలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తుంగతుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంస్థలు, రహదారులు, వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

**రూ.29 కోట్లతో కోర్టు భవనం:**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రూ.29 కోట్ల అంచనా వ్యయంతో నేషనల్ హైవే 365 లో కోర్టు భవన నిర్మాణానికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కోర్టు భవనం అందుబాటులోకి వస్తే ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.

**ఫైర్‌స్టేషన్.. వంద పడకల ఆసుపత్రి:**

నియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

**డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి:**

తిమ్మాపురం నుంచి వెంకేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**3 వేల ఎకరాల సీలింగ్ భూమి పంపిణీ:**

నూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ దేశ్‌ముఖ్ జేన్నారెడ్డి కుటుంబానికి చెందిన సుమారు 3 వేల ఎకరాల సీలింగ్ భూమిని 2 వేల మంది రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిరాల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పానుగంటి నరసింహారెడ్డి, మద్దిరాల మండల అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న, నూతనకల్ అధ్యక్షుడు మల్లారెడ్డి, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, పాల్వాయి నాగరాజు, దీప్లా నాయక్, నల్లు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం.ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

**నాగారం ఆగస్టు 12 ప్రజా జ్యోతి.**

గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామపంచాయతీ లో 10 లక్షల ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కన్నేబోయిన వెంకట బిక్షం తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్ సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న ఉప సర్పంచ్ చీరిక నరేందర్ రెడ్డి మండల నాయకులు ఎలమకంటి సోమయ్య బండ గొర్ల జనార్దన్ లింగారెడ్డి దశరథ వెంకన్న శేఖర్ గద్దల సైదులు గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి కార్యదర్శి కిరణ్ వార్డు మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి

గతంలో ఈ మార్గం డొంకగా ఉండటంతో పాటు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడి మట్టి రోడ్డు దిగబాటుకు గురికావడంతో ధాన్యం తరలించేందుకు రైతులు అనేక అవస్థలు పడిన విషయం తెలిసిందే.స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు వేగవంతమయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను ప్రొక్లెయిన్‌తో తొలగించడంతో పాటు, ఆక్రమణకు గురైన డొంకను ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేశారు. అనంతరం రామాపురం నుంచి ఈకే పేట తండా వరకు రెండు గ్రామాలను కలిపే రోడ్డు ఫార్మేషన్ పనులను పూర్తి చేశారు.త్వరలో మెటల్, తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు స్థానిక సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి, రైతులు తెలిపారు. రోడ్డు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలతో పాటు రైతులకు రవాణా సౌకర్యం మెరుగుపడి, పంటల తరలింపులో ఇబ్బందులు తొలగనున్నాయని వారు పేర్కొన్నారు.అదేవిధంగా తెల్లబెల్లి నుంచి ఈకే పేట, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం వరకు డబుల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి కోరారు

# ఉద్యోగుల వేతనాల్లో 'కోత' సరే..చికిత్సలు పొందే మార్గమేది సారూ....!

మొదటిపేజీ తరువాయి

**మిర్యాలగూడ, ఆగస్టు 12.( ప్రజాజ్యోతి ):**

ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షన్ దార్లకు మెరుగైన వైద్య చికిత్స అందించే దుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతీసుకోవచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల హెల్త్ కార్డులు ఇప్పటికీ డౌన్లోడ్ కావడం లేదని, చికిత్సలు అందించడం లేదని అయినప్పటికీ మూడు నెలలుగా వేతనాలలో కోత విధించి ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ ప్రశ్నించారు. బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన బంజారా ఉద్యోగుల సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షన్ దార్లకు కార్పొరేట్ వైద్యం అందించడం కోసం వారి వేతనంలో బేసిక్ పే లో 1.5శాతం తీసుకుని మూడు నెలలు దాటినా చికిత్స లు అందించకపోవడం ఎంత వరకు సమంజ సమని అన్నారు. ఒకవైపు చికిత్సలు అందించే విషయంలో ప్రైవేటు,కార్పొరేట్ ఆసుపత్రులతో సరైన ఒప్పందం చేసుకోక పోవడం మరోవైపు చికిత్సఅందించకుండానే వేతనాల్లో కోత విధించడం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్ దారులనుఅవమానాలకు గురి చేయడం లాంటిదేనని అన్నారు. ఇప్పటికే లక్షలాదిమంది ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షన్ దారులు కార్డులు డౌన్లోడ్ అవుతాయోమో అని ఆశతో నెట్ సెంటర్ లచుట్టూ తిరుగు తున్నారని, కొంతమంది ఉద్యోగఉపాధ్యాయులు,పెన్షన్ దారులు చికిత్సల కోసం ప్రైవేటు,కార్పొరేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. చికిత్సలు అందించకుండానే వేతనంలో కోత విధించిన మే,జూన్, జూలై నెలల వేతనాలను తిరిగి ఉద్యోగుల, పెన్షన్ దార్ల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కమిటీలో సభ్యులుగా ఉన్న వివిధ సంఘాల నాయకులు ఈ విషయమై నోరు మెదపకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. హెల్త్ కార్డుల జారీ, చికిత్సలు అందించే విషయంలో ప్రభుత్వం తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్క, సైదా, జామ్లా లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్,చీనా నాయక్,రమేష్ లాలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు....జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

పంట మార్పిడి ద్వారా భూమికి ఉపశమనం కలుగుతుంది. ఎప్పుడు నీటిలో తడిసే వరి కాకుండా ఆరుతడి పంటలు వేయడం ద్వారా భూమిలోని భూసారం ద్వారా బలం చేకూరి ఆరతడి పంటలు బాగా పండుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం లక్కవరం గ్రామ రైతు వెంకటరెడ్డి సాగు చేస్తున్న మిర్చి, బంతి, కురగాయల సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, మండల వ్యవసాయ అధికారిని రావిరాల స్వర్ణ, ఏ డి ఏ ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
గురువారం 13 ఆగస్టు 2026

# గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## - ప్రాంతీయ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి
## - అంబేద్కర్ చౌరస్తాలో గ్రామస్తుల నిరసన








**తుంగతుర్తి, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి):**

ప్రాంతీయ గ్రామమైన గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గొట్టిపర్తి మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో బహుజన ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చింతకుంట్ల హరిబాబు అధ్యక్షతన గ్రామస్తులు నిరసన చేపట్టారు. బుధవారం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి, మండల కేంద్రం ఏర్పాటు చేయాలనే తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇది నిరసన కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ సర్పంచ్ చిలకల వెంకన్న మంజుల హాజరై సంఘీభావం వ్యక్తం చేసి మాట్లాడారు.గొట్టిపర్తి గ్రామం చుట్టుపక్కల గ్రామాలకు భౌగోళికంగా అనుకూలంగా ఉండటంతో పాటు, ప్రజలకు రవాణా పరంగా కూడా అందుబాటులో ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వైద్యం, రెవెన్యూ తదితర సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు తమ డిమాండ్ ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సోమన్న, మండల సాధన కమిటీ సభ్యులు చింతకుంట్ల పరమేష్, కోతి కోటి యాకయ్య,సురేష్, నగేష్, శంకర్, నిమ్మల కృష్ణ, పాశ, శరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

---

# 91 ఏళ్లుగా విద్యార్థి సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటం

## - ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బంటు వెంకటేశ్వర్లు




**మిర్యాలగూడ, ఆగస్టు 12,( ప్రజాజ్యోతి ):**

దేశంలో విద్యార్థుల సమస్యలపై 91 ఏళ్లుగా పోరాడుతున్న సంస్థ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ 91వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా ఎండీ సారియా అనే విద్యార్థిని ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పొదిల శ్రీనివాస్, జిల్లా యాదగిరి లనుఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ మాట్లాడుతూ గత 91 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలనునిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సంతోష్,రామ్ చరణ్,అబ్దుల్ ఏఐవైఎఫ్ నాయకులు ఆకారపు లోకేశ్, కార్తీక్ ,బంటు లోకేశ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలు

**భువనగిరి ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ,కార్యాలయంలో "భారత గ్రంథాలయ పితామహుడు" డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 132వ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నేషనల్ లైబ్రేరియన్ 'డే ) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం.డి. ఓవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ముందుగా డా,ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి, సమాజంలో పఠనాసక్తిని పెంపొందించడానికి డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ప్రతిపాదించిన గ్రంథాలయ శాస్త్ర ఐదు సూత్రాలు (ఐదు లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ) నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రామాణికంగా నిలుస్తు న్నాయని పుస్తకాలు కేవలం జ్ఞాన భాండాగారాలు మాత్రమే కాకుండా, విద్యార్థులు,యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి మార్గదర్శకాలు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు జిల్లాలోని అన్ని గ్రంథాల యాల్లో నాణ్యమైన పుస్తకాలు మరియు వసతులు అందుబాటులో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పాఠకులు,విద్యార్థులు, డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చు కోవాలని, జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, శాఖా గ్రంథపాలకులు సిబ్బంది, పాఠకులు, మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట మార్పిడి తప్పనిసరి ఎంపీడీవో మల్సూర్ నాయక్

**నడిగూడెం, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ రైతులకు సూచించారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో మొక్కజొన్న సాగుకు ముందుకు వచ్చిన రైతు యలక రామిరెడ్డి వ్యవసాయ భూమిని సర్పంచ్ దున్నా శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ సూచనల మేరకు రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. వరి సాగుతో నష్టపోయే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అనిల్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఏఈఓ వెంకటరెడ్డి, జీపీఓ కోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, రైతు యలక రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రూపా రెడ్డి హత్యతో ఉలిక్కిపడ్డ కొండమల్లేపల్లి..

# నిందితుల కోసం పోలీసుల వేట



- తలపై బలమైన దాడి.. శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు సమాచారం
- ఫోన్ కాల్ వివరాలపైనా పోలీసుల ఆరా.. నిందితుల కోసం ముమ్మర గాలింపు



**కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రూపా రెడ్డి (51) దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రూపా రెడ్డి మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో మృతి చెందినట్లు సమాచారం.రూపా రెడ్డి తలపై బలమైన వస్తువుతో దాడి చేసిన ఆనవాళ్లతో పాటు శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఈ హత్య పక్కా ప్రణాళికతో జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.హైదరాబాద్‌లో ఉన్న ఆమె భర్త రాత్రి రూపా రెడ్డికి ఫోన్ చేయగా ఆమె ఫోన్‌కు స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చిన ఆయన ఇంట్లో అద్దెకు ఉంటున్న వారికి ఫోన్ చేసి విషయం తెలుసుకోవాలని కోరారు. వారు ఇంటికి వెళ్లి చూడగా రూపా రెడ్డి రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ పోలీసు సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరించారు.హత్య జరిగిన సమయంలో ఇంటి పరిసరాల్లో ఎవరెవరు ఉన్నారు, రూపా రెడ్డికి ఇటీవల ఎవరెవరి నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి ఎవరితో ఆమె మాట్లాడారు,అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె ఫోన్‌కు సంబంధించిన కాల్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ వివరాల ఆధారంగా దర్యాప్తులో కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.రూపా రెడ్డి గత 28 సంవత్సరాలుగా నాగార్జున పబ్లిక్ స్కూల్‌లో విధులు నిర్వహిస్తూ విద్యారంగంలో సేవలందిస్తున్నారు. అలాంటి వ్యక్తి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దారుణ హత్యకు గురికావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో కొండమల్లేపల్లి పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు.రూపా రెడ్డి హత్యకు అసలు కారణం ఏమిటన్నది ప్రస్తుతం మిస్టరీగా మారింది. వ్యక్తిగత కక్షలు, ఆర్థిక లావాదేవీలు, పాత వివాదాలు తదితర అంశాలతో పాటు ఇతర కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు ముందు, తర్వాత అనుమానితుల కదలికలు, ఫోన్ కాల్ వివరాలు, సీసీ కెమెరా దృశ్యాలు, ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.ఏ చిన్న విషయానికైనా ప్రాణాలు తీసే స్థాయికి హింస పెరుగుతున్న పరిస్థితులు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ దారుణ హత్యకు గురికావడం మరింత భయాందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.నిందితులు ఏ స్థాయిలో ఉన్నా వదిలిపెట్టకుండా పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేసినట్లు సమాచారం. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# గోరింటాకుతో సంప్రదాయాల పరిమళం

- సంప్రదాయాలను కాపాడుతూ..
భావితరాలకు అందించాలి - మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా, జె.ప్రసన్న కుమారి

గరిడేపల్లి,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):

గోరింటాకుతో సంప్రదాయాలను కాపాడుతూ,వాటి పరిమళాన్ని భావితరాలకు అందించాలని పి.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. జె. ప్రసన్న కుమారి అన్నారు.ఆషాఢ మాసంలో నిర్వహించే 'ప్రతి ఇంట గోరింట'పండుగను పురస్కరించుకుని బుధవారం పాఠశాలలో 'ప్రతి తరగతి గోరింట'కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ.. మన సంస్కృతి,సంప్రదాయాల ను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఆషాఢ మాసంలో గోరింటాకుకు ఉన్న ప్రాధాన్యతతో పాటు ఆరోగ్య పరిరక్షణలో దాని ఉపయోగాల ను విద్యార్థులకు వివరించారు. మన సంప్రదాయాలను ఈ తరానికి అందించే వారసులమ ని,విద్యార్థులు వాటిని నేర్చుకు ని భావితరాలకు అందించే వార సులుగా నిలవాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య సిబ్బంది నాగరాజు,సతీష్ కుమార్,శైలజ,వెంకటేశ్వర్లు, వీరభద్రం,విష్ణువర్ధన్,డా.కందు ల శివకృష్ణ,డా.శ్రవణ్‌తో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ..

- మామిడిపల్లి విద్యార్థికి సన్మానం
- ఉన్నత చదువులతో గ్రామానికి మంచి పేరు తేవాలి- సర్పంచ్ అంబటి శ్రీనివాస్

నాగారం ఆగస్టు 12 ప్రజా జ్యోతి.

జేఈఈమెయిన్స్ 2026లో ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించి, జార్ఖండ్‌లోని బిట్ మెస్రా (డీమ్డ్ వీవంతి)లో కెమికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌లో సీటు సాధించిన మామిడిపల్లి గ్రామానికి చెందిన పేరాల గౌతమ్ (శ్రీనివాస్ కుమారుడు)ను గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకు సాధించి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో సీటు పొందడం గ్రామానికి గర్వకారణమన్నారు.గౌతమ్ ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మామిడిపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెబోయిన సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భవాని, రెండో వార్డు సభ్యుడు పేరాల ఈశ్వర్, ఐదో వార్డు సభ్యురాలు పేరాల శిరీష, గ్రామ నాయకులు కనుకు లింగన్న, ఇరుగు సతీష్, పేరాల సురేష్, మొలకపురి వెంకన్న తదితరులు పాల్గొని గౌతమ్‌ను అభినందించారు.



# వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి





దామరచర్ల, ఆగస్టు 12,(ప్రజాజ్యోతి):

దామరచర్ల మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (50)మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు మండల కేంద్రంలో జాన్ పహాడ్ వెళ్లే మార్గంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో సుమారు 50 సంవత్సరాలు వయసుగల కుర్తి తెలియని వ్యక్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నల్ల పాయింట్,తెల్ల చొక్కా ధరించి ఉన్నాడు. మృతుని ఆచూకీ తెలిసినవారు వాడపల్లి ఎస్సై 8712670191 నెంబర్ కు గానీ, స్టేషన్కు గాని సమాచారం అందజేయాలని ఎస్ హెచ్ ఓ కోడిరెక్క జోజి తెలిపారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నాంపల్లి, ఆగస్టు,12(ప్రజా జ్యోతి ):

ప్రజా సమస్యలపై అధికారులు నిరంతరం కృషి చేయాలని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి ఆర్ కె రామకృష్ణ శర్మ అధ్యక్షతన గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. గ్రామాలలో తాగునీటి సమస్యలపై మిషన్ భగీరథ అధికారులు పర్యవేక్షించి ప్రజలకు నీరందించే విధంగా చూడాలి. మండలంలో ప్రభుత్వ వైద్యాధికారులు ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సంబంధిత వైద్యాధికారులతో మాట్లాడి వైద్యానికి సరిపోయే డాక్టర్లను నియమించేటట్లు కృషి చేస్తామన్నారు.సాదా బైనామాలు పట్టా చేయడంలో ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి పట్టాలు చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు ప్రజలకు సమన్వయంగా పనిచేయాలి.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అర్హులైన వారికి అందే విధంగా చూడాలి. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ ప్రాంతం కాబట్టి మిషన్ భగీరథ నీరు తాగునీరు, సాగునీరు సరఫరా అయ్యే విధంగా ప్రభుత్వం, అధికారులు పని చేయాలి. మండలంలోని లక్ష్మణాపురం ప్రాజెక్టుల పనులు నత్త నడకగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు త్రాగునీరు, సాగునీరు అందించాలని అన్నారు. ప్రాజెక్టు కింద ముంపుకు గురైన రైతుల భూములు, ఇండ్లు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందకా తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలి. మండలంలో గ్రామాల మీదగా, ఫ్యూచర్ సిటీ, బుల్లెట్ రైలు, పేరుతో భూమి నష్టపోతున్న రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ దోటి వెంకన్న, ఎంపీఓ మధు, ఆర్డబ్ల్యూసి ఏఈ, జి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్బి, ఏఈ వికాస్, మండల వ్యవసాయ అధికారి బండారు శివ, ఏపీఎం శోభారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఏపీఓ గుంటుక వెంకటేశ్వర్లు, విద్యుత్ ఏఈ, హౌసింగ్ ఏఈ, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతి శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

- ఎంపిడిఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):

వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు సంరక్షించు కోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓఎం. శేషగిరిశర్మ కోరారు. మంగళవారం మిర్యాలగూడమండలం ఊట్లపల్లి గ్రామంలో వనమహోత్సవం, కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ముఖ్యం కాదని తదుపరి వాటిని సంరక్షించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం సాగుతున్నదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.శేఖర్ రావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏపిఒ సూర్య నాయక్, ఈసి కళావతి, చంద్రకళ పాల్గొన్నారు.



# పనిలో వేగం పెంచాలి...

## - మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
## - అధికారులను ఆదేశించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
## -1,805 మందితో తాత్కాలిక జాబితా



**హుజూర్ నగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

హుజుర్ నగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే సవరణ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

**ప్రతి బ్లాక్ పరిశీలన**

ఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, వాటి జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు.



**తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులు వేగవంతం**

ఇండ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణాలు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు.

**1,805 మందితో తాత్కాలిక జాబితా**

ఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రాథమికంగా 1,805 మంది అర్హులైన లబ్ధిదారులతో జాబితాను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అయితే ఈ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. అర్హత లేని వారి పేర్లు ఉంటే తొలగిస్తామని, నిజమైన పేదలకు మాత్రమే ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు పిడి హౌసింగ్ జబ్బర్ హేహ్మద్, తహసిల్దార్ కవిత మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, గుద్దేదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# కాటమయ్య రక్షణ కిట్టుపై శిక్షణ



**గరిడేపల్లి,ఆగస్టు 12(ప్రజా జ్యోతి):**

కల్లు గీత కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా కీతవారిగూడెం గ్రామంలో కాటమయ్య రక్షణ కిట్టు వినియోగం, తాటి చెట్టు ఎక్కే విధానంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కల్లు గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు చెన్నగాని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ హౌస్ అధికారి, హుజూర్‌నగర్ వారి ఆదేశాల మేరకు, జిల్లా బీసీ సంక్షేమ శాఖకు చెందిన గంట వెంకటేశం,బండారి రాంబాబు అధికారుల సూచనలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షకులు మడ్డి అంజిబాబు, అబ్బగాని కాశయ్య,చెన్నగాని సైదులు కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టును సక్రమంగా వినియోగించే విధానం,తాటి చెట్టు ఎక్కేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,రక్షణ పరికరాలను ఉపయోగించే పద్ధతులను వివరించారు. అనంతరం కార్మికులకు తాడు ఎక్కే విధానాన్ని ప్రాయోగికంగా ప్రదర్శించారు. కల్లు గీత కార్మికులు విధుల్లో తప్పనిసరి గా రక్షణ కిట్టును ఉపయోగించి ప్రమాదా లను నివారించుకోవాలని ఈ సందర్భం గా సూచించారు.ప్రతి కార్మికుడి ప్రాణ భద్రతకు కాటమయ్య రక్షణ కిట్టు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ పుట్ట శ్రీనివాస్,తుమ్మల సైదయ్య,పొలంపల్లి ఆనంద్‌బాబు, గుండు వెంకటేశ్వర్లు,అమరగని యశ్వంత్,బొల్లెపల్లి శ్రీనివాస్,రాంబాబు, వెంకటేశ్వర్లు,అమరగని సైదులు, బొల్లెపల్లి సైదులు,నర్సింగ్ సైదులు, నర్సింగ్ నాగసైదులు,తుమ్మల నర్సయ్య,చెన్నగాని నాగయ్య, అమరగని శ్రీను,కర్నాటి సైదులు, అనంతు కాట్టయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మోతె లో భార్యాభర్తలు దారుణ హత్య..

## - మోతె శివారులో వ్యవసాయ భూమిలో పూడ్చిన మృతదేహాలను వెలికితీత.....
## - సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహ.....

మోతె ఆగస్టు12 ( ప్రజా జ్యోతి ):



మోతే మండల కేంద్రం శివారులో భార్యాభర్తల మృతదేహాలు వ్యవసాయ భూమిలో పూడ్చిపెట్టిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాటు వేసేందుకు వెళ్లిన కూలీలు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు.మోతే మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన అండర్‌పాస్ సమీపంలోని వ్యవసాయ భూమిలో మృతదేహాలు పూడ్చిపెట్టినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ లచ్చిరెడ్డి, తహసీల్దార్ ఎం. వెంకన్న సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.వెలికితీసిన మృతదేహాలు మోతే మండల పరిధిలోని బిక్య తండాకు చెందిన హలావత్ నాగు (53), హలావత్ బుజ్జా (46)గా పోలీసులు గుర్తించారు. వీరిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాలను భూమిలో పూడ్చిపెట్టినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ నర్సింహా తెలిపారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.




# ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్

మిర్యాలగూడ, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):

సోషలిజమే మానవాళి విముక్తికి దోహదకారి అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడు తూ దేశంలోమతోన్మాద శక్తులు పెరగకుండా లౌకికతత్వానికి హాని కలగ కుండా ఎన్నో పోరాటాలకు ఆయన రూపకల్పనచేశా రన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడన్నారు. నేటి పాలకులు ఆయన రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలనుఎండగట్టాలన్నారు. సిపిఎం నుండి దేశ ప్రతినిధిగా



అనేక అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని కమ్యూనిజం విశిష్టతను ప్రపంచానికిచాటాడన్నారు.వర్తమాన పరిస్థితు లను ఆకలింపు చేసుకొని వాటికి తగ్గట్టుగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని ఆయన బాటలో కార్యకర్తలునడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు భావండ్ల పాండు, ముత్యాలలక్ష్మీనారాయణ,కోడిరెక్క మల్లయ్య, రామారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్ నాయక్, సైదానాయక్, జగన్ నాయక్, సంపత్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ఆసుపత్రి పరిసరాలను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సాత్విక్

రామన్నపేట,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

ఆసుపత్రి వద్ద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ కలెక్టర్ సాత్విక్ అన్నారు. బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ (పి.హెచ్.సి)ను ఆయన తనిఖీ చేశారు. ఒఆర్ఎస్ పొట్లాలు రికార్డును, పరిసరాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. స్టాఫ్ నర్స్ పోస్ట్ ఖాళీగా ఉందని వైద్యులు తెలపడంతో అర్హత కలిగిన అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట వైద్యులు శివసాయి, కళ్యాణి, సూపర్వైజర్ వాణిశ్రీ, ల్యాబ్ టెక్నిషియన్ యాదగిరి తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ యు టి ఎఫ్ వినతి

మిర్యాలగూడ,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి)ఆధ్వర్యంలో దశలవారి ఆందోళనలో భాగంగా బుధవారం మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ సైదిరెడ్డి కి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిఆర్సి వెంటనే ప్రకటించాలని , 6 విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలని , 2003 డీఎస్సీఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని తదితర 29 డిమాండ్ల తో యుఎస్పిసి ఆధ్వర్యంలో రెండవ దశ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 19న, జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా, ఆగస్టు 29న,రాష్ట్ర రాజధానిలో వేలాది ఉపాధ్యాయులు నిరసన తెలియజేస్తా మన్నారు, సమస్యలు పరిష్కారం కానిపక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు మొర్తాల శ్రీనివాసరెడ్డి, ఎ.చిన్నవెంకన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోడిరెక్క జయరాజు, సాజిద్ అలీ, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఉస్మాన్అలీ, పులిసత్యనారాయణ, ప్రశాంతి, కోటియా నాయక్, మక్తనాయక్, దాశివ, డిటిఎఫ్ బాధ్యులు సయ్యద్ బాబా పాల్గొన్నారు.



# హోంగార్డ్ రాజయ్యకు ఘన వీడ్కోలు

## - 32 ఏళ్ల సేవలను కొనియాడిన - ఎస్పీ కే.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

జిల్లా పోలీస్ భరోసా సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న రాజయ్య బుధవారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ రాజయ్య దంపతులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో 32 ఏళ్ల పాటు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించిన రాజయ్య సేవలను ఎస్పీ కొనియాడారు.విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత,అంకితభావం అభినందనీయమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం రాజయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితాన్ని ప్రశాంతంగా, ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్‌చార్జి రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రాజు, ఆర్ఎస్ఐ అశోక్, రాజయ్య కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఇంటింటికి తిరంగా జెండా

**నూతనకల్... ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**



దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికి చేర్చే మహత్తర కార్యక్రమమే హర్ ఘర్ తిరంగా ఉద్యమం అని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా ఉద్యమం దేశ వ్యాప్తంగా దేశ భక్తి జాతీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించవచ్చని పేర్కొన్నారు.జాతీయ పతాకాన్ని ఎగరవేయడం కేవలం ఒక కార్యక్రమం కాదని దేశంపట్ల మనకున్న గౌరవం, భాధ్యతను చాటే జాతీయ కర్తవ్యం అని అన్నారు. జాతీయ ఐక్యత,సమైక్యత, దేశభక్తి భావాలను మరింత భాలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగరవేయాలని వారు కోరారు.

# తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.

**పెన్ పహాడ్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ దఫా విద్యా శాఖ మంత్రి లేకపోవడం ఒక స్పష్టమైన లోపంగా కనిపిస్తుందని అందువల్ల తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు బుధవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ లతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ....

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు సరైన సమయంలో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడే ప్రమాదం ఉందని రాష్ట్ర వ్యాపితంగా అనేక జిల్లాలకు డిఈవోలు లేరని రాష్ట్రంలో సగానిపైగా మండలాలకుఎంఈఓ లు కూడా లేరని 16 యూనివర్సిటీల్లో సుమారు రెండువేల పోస్టు లు ఖాళీగా ఉన్నాయని ఒక్క ఉస్మానియాలోనే సుమారు 1000 పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హశీ అని అన్నారు. ఈ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి తో పాటు హోం శాఖ మంత్రి కూడా



లేకపోవడం గతంలో ఎప్పుడూ జరగలేదని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆలోచన ఉన్నవారు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తారని కానీ తెలంగాణలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని గత రెండున్నరేళ్లుగా, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, నర్సింగ్, ఐటిఐ,,బిఎడ్,డీఎడ్, మెడిసిన్, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో ఉత్తీర్ణైన వారి సర్టిఫికెట్లు కాలేజీ యాజమాన్యం దగ్గర ఉండడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాగే పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కూడా సరిగా లేని ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా నేటికీ పుస్తకాలు బ్యాగులు పాఠశాలలో అందించడం లేదని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం సర్టిఫికెట్ల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ కోసం విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తే వారికి బీసీ హక్కుల సాధన సమితి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



**పెన్‌పహాడ్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):**

ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని ధర్మపురం, మహమ్మదాపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎమ్ఎస్పీ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు కొండేటి గోపి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు మండల ఇన్‌ఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్థాయి నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం మాదిగలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో నూతన కమిటీలతో పాటు నూతన దిమ్మెలను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాల వలనే ఆరోగ్యశ్రీ, ఉచిత రేషన్ బియ్యం, చిన్నపిల్లల గుండె ఆపరేషన్లు వంటి ఎన్నో సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.

**ధర్మపురం కమిటీ:**

ధర్మపురం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ముక్కెల మహేష్ మాదిగ, ఎమ్ఎస్పీ అధ్యక్షుడిగా నిమ్మాది కమలాకర్ మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నెమ్మది వంశీ, ప్రధాన కార్యదర్శిగా నెమ్మది సిద్ధార్థ, ప్రచార కార్యదర్శిగా అజయ్ పాల్వాయి, సంయుక్త కార్యదర్శిగా దోసపాటి సుమన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి అంజయ్య, చెరుకుపల్లి



సతీష్, నెమ్మది రాధాకృష్ణ, మేతరి బొల్లికొండ మల్లయ్య పాల్గొన్నారు.

**మహమ్మదాపురం కమిటీ:**

మహమ్మదాపురం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కొండేటి వెంకట్ మాదిగ, ఎమ్ఎస్పీ అధ్యక్షుడిగా నల్ల సతీష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా కిన్నెర శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా గాదే సందీప్ ఎంపికయ్యారు. మహిళా మాదిగ సంఘం అధ్యక్షురాలిగా కొండేటి నందిని, ఉపాధ్యక్షురాలిగా కొండేటి ప్రత్యూష ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి అంజయ్య, మెట్టుపల్లి సతీష్, కొండేటి మారయ్య, కొప్పుల నాగేష్, మామిడి అరవింద్, మార్పెల్లి అశోక్, నల్ల వినోద్, కిన్నెర సందీప్, ములుగురి సైదులు, కత్తి రమేష్, కొండేటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి :

## - దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెంలో అవగాహన సదస్సులు
## - చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి- ఎస్సై రవీందర్

**చౌటుప్పల్, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి )**

యువత, విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఎస్సై రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెం గ్రామాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సామాజిక అనర్థాలపై స్థానిక ప్రజలకు, యువతకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత చెడు సావాసాలకు దూరంగా ఉంటూ, చదువు పైనే పూర్తి దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గుప్తంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



---

# వైవిధ్య పంటల సాగుతో రైతుకు నిరంతర ఆదాయం

## - రెండు ఎకరాల్లో ఆరు రకాల పంటలు సాగు చేస్తున్న రైతు వెంకటరెడ్డిని అభినందించిన కలెక్టర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

ఒకే రకం పంటపై ఆధారపడకుండా విభిన్న రకాల పంటలను సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అభినందించారు.సూర్యాపేట పరిధిలోని రైతు పాశం వెంకటరెడ్డి పొలాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పొలంలో సాగు చేస్తున్న పంటలు,సాగు విధానాలు, దిగుబడులు, మార్కెటింగ్ తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాల భూమిలో బీర,మిర్చి,బంతిపూలు,బెండకాయ, దోసకాయ, వంకాయ తదితర ఆరు రకాల పంటలను సాగు చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.



**ఎకరానికి తగ్గట్టుగా విభిన్న సాగు**

30 గుంటల్లో సాగు చేసిన మిర్చి ద్వారా సుమారు 10 టన్నులు,బీర ద్వారా 4 టన్నులు, బంతిపూల ద్వారా 1.5 నుంచి 2 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు తెలిపారు.అలాగే బెండకాయ,దోసకాయ తదితర పంటల ద్వారా మరో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.ఒకే పంటపై ఆధారపడటం వల్ల నష్టాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, విభిన్న పంటలు సాగు చేయడం ద్వారా నిరంతరం ఆదాయం పొందవచ్చని రైతు వివరించారు.రైతు అనుసరిస్తున్న వైవిధ్యభరిత సాగు విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇతర రైతులు కూడా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని పాటించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.అనంతరం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీశ్రీ) ఐదు ఎకరాల్లో సంపూర్ణ సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పరిశీలించారు.రైతుతో మాట్లాడి పంట దిగుబడి,అంతర్గత పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు.డ్రాగన్ ఫ్రూట్ తోటలో అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.అలాగే పొలం గట్ల వెంట వివిధ రకాల చెట్లను పెంచడం ద్వారా భవిష్యత్‌లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఏడీఏ రవి,ఎంఏఓ స్వర్ణ, తహసీల్దార్ కవిత,మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్పులు,ఫీజు రీ ఎంబర్స్మెంట్మెంట్ చెల్లించకుండా..! పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం

**- డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవినాయక్,శంకర్**

**మిర్యాలగూడ,ఆగష్టు 12, (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్ షిప్పులు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్న దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవి నాయక్ లు ఆరోపించారు. బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుస్తుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుం దన్నారు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలచేయకపోవడంతో కళాశాల యజమా న్యం రియంబర్స్మెంట్ కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించు కోవట్లేదన్నారు.ప్రభుత్వ విద్య బలోపేతానికి రాబోయే అసెంబ్లీ సమావేశం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు.ప్రభుత్వ విద్య బలోపేతానికి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, జిల్లా నాయకులు వీరన్న, సంపత్,లోహి,ఝాన్సీ, డివిజన్ కమిటీ సభ్యులు కార్తీక్, సమీర్, హనుమంతు, వెంకటేష్, చరణ్ పాల్గొన్నారు.




# ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌లో డెంటల్ క్యాంప్..

**నల్గొండ ఆగస్టు 12,(ప్రజాజ్యోతి ):**

విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యాజ మాన్యం పేర్కొన్నారు. ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్స్ సహకారంతో బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో విద్యార్థులకు డెంటల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్‌కు చెందిన సీనియర్ వైద్యులు విద్యార్థులకు దంతాల ఆరోగ్యం, దంత సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం, ఆహారపు అలవాట్ల విషయంలో జాగ్రత్తలు పాటించడం, దంత సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం వంటి పలు సూచనలు చేశారు.ఈ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులందరికీ దంత పరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న దంత సమస్యలను గుర్తించి తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ సీనియర్ డాక్టర్ సుచరిత, పీడో విభాగం హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డా. రాజేందర్ రెడ్డి, డా. యశ్వంత్, పాఠశాల కరస్పాండెంట్ సత్యశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్ లైబ్రరీకి మహర్దశ

**- మౌలిక వసతుల కోసం 5 లక్షలు మంజూరు చేసిన**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**





**హుజూర్‌నగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయానికి త్వరలో కొత్త హంగులు సమకూరనున్నాయి. గ్రంథాలయంలో మౌలిక వసతుల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ రూ.5 లక్షల నిధులను మంజూరు చేశారు.డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. తొలుత డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయంలోని మౌలిక వసతులను పరిశీలించి, విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యాలపై ఆరా తీశారు.
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. పుస్తకాల లభ్యత, తాగునీరు, ఫర్నిచర్, వెలుతురు తదితర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకోవడానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యకు అనుగుణంగా వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు.

**మౌలిక వసతుల కోసం రూ.5 లక్షలు**

గ్రంథాలయంలో సివిల్ వర్క్స్, పెయింటింగ్, అదనపు కుర్చీలు, టేబుళ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతుల కల్పన కోసం రూ.5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. మంజూరైన నిధులతో వెంటనే పనులు చేపట్టి గ్రంథాలయాన్ని పాఠకులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడీఏ రవి, తహసీల్దార్ కవిత, గ్రంథాలయ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణం చెందిన దివ్యాంగుడి కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సాయం

**సూర్యాపేట ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన దివ్యాంగుడు ఆదిమళ్ల రవికుమార్ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి జిల్లా దివ్యాంగుల మిత్రబృందం అండగా నిలిచింది.సూర్యాపేట జిల్లాలోని దివ్యాంగులు అందరూ కలిసి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి రవికుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుడు రవికుమార్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబ పెద్దను కోల్పోయిన పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం ద్వారా దివ్యాంగుల మిత్రబృందం మానవతా దృక్పథాన్ని చాటుకుంది.ఈ సందర్భంగా మిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ రవికుమార్ కుటుంబానికి తమ వంతు అండగా నిలవాలనే ఉద్దేశంతో జిల్లాలోని దివ్యాంగుల సహకారంతో రూ.40 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ నయీమ్, కొరివి సైదులు, బెంగారపు భిక్షపతి, వీరమల్ల యాదగిరి, కర్నాటి జయకృష్ణ, నల్లెడ మాధవరెడ్డి, యుద్ధ సైదులు, ఏలే జానయ్య, సీఎం సైదులు, ఉప్పెనపల్లి సైదులు, ఎరుకల రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం కలిగితే సహించేది లేదు..

## - సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..

## - ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నల్లగొండ ఆగస్టు 12,(ప్రజా జ్యోతి ):**



ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో కమిషన్ సభ్యులతో కలిసి ఎస్సీ, ఎస్టీల భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించొద్దు ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించరాదని, మిగిలిన నిధులతో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పించాలని బక్కి వెంకటయ్య సూచించారు. ఉద్యోగాలు, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని, అన్యాయం జరిగితే కమిషన్ కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించారు.దాడుల కేసుల్లో త్వరిత న్యాయం ఎస్సీ, ఎస్టీలపై




దాడులకు సంబంధించిన కేసులను జాప్యం లేకుండా పరిష్కరించాలని, బాధితులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.1.89 కోట్ల పరిహారాన్ని బాధితులకు అందించేందుకు ప్రభుత్వ స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. గుడితాండ ఆర్‌అండ్‌ఆర్‌లో పరిహారం అందని 130 మంది సమస్యపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు.బైపాస్‌లో మహనీయుల విగ్రహాలు తొలగించొద్దునల్లగొండ బైపాస్ వద్ద ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను తొలగించకుండా కమిటీ ఏర్పాటు చేసి సమస్యను పరిశీలించాలని కమిషన్ చైర్మన్ సూచించారు.శూన్యపహాడ్‌గణేష్‌పహాడ్ రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ..జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసుల్లో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు.ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ..జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై ఏటా 90 నుంచి 100 వరకు దాడుల కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 54 కేసులు విచారణలో ఉండగా, ఇప్పటివరకు 6 కేసుల్లో కోర్టుల ద్వారా శిక్షలు విధించబడినట్లు వెల్లడించారు. బాధితులకు పరిహారం అందేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ మాట్లాడుతూ...ఎస్సీ, ఎస్టీల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని కోరారు. బైపాస్‌లోని మహనీయుల విగ్రహాలను తొలగించరాదని, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ నిధులు కేటాయించాలని సూచించారు. శూన్యపహాడ్‌గణేష్‌పహాడ్ రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎస్సీ, ఎస్టీల సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.

---

# పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం

## - విధి నిర్వహణలో ఆమె కనబరిచిన క్రమశిక్షణ, అభినందనీయశీ..

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి ):**



నల్గొండ జిల్లా పోలీస్ శాఖ హోమ్ గార్డ్స్ విభాగంలో 19 సంవత్సరాల పాటు అంకితభావంతో, క్రమశిక్షణతో సేవలం దించి, దేవరకొండ సబ్‌జైలులో విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందిన హోమ్ గార్డ్ శ్రీమతి పోలుదాసు మహాలక్ష్మిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో 19 సంవత్సరాల పాటు అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న పోలుదాసు మహాలక్ష్మికి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ఆమె కనబరిచిన క్రమశిక్షణ, అంకితభావం, సేవా నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు.హోమ్ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు అందించిన సేవలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. శాఖ తరఫున ఆమెకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. కళ్యాణ్ రాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు ఆపన్నహస్తం

నూతనకల్.. ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):

తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ సంరక్షణలో జీవిస్తున్న ఇద్దరు ఆడపిల్లల కుటుంబానికి ఇటీవల నానమ్మ కూడా కాలు విరిగి మంచానికే పరిమితం కావడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. కనీసం తినడానికి తిండి, ఉండేందుకు ఇల్లు కూడా లేని పరిస్థితిలో ఆ కుటుంబం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ లు మానవతా దృక్పథంతో స్పందించారు. మండల కేంద్రానికి చెందిన గుండాల అవిలమ్మ కుమారుడు గుండాల లింగయ్య కోడలు సరిత మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు వీరికి ఇద్దరు కుమార్తె లు లిఖిత నిఖిత లను నాయనమ్మ ఆయన అవిలమ్మ కూలి పనులకు వెళ్లి ఆ కుటుంబాన్ని పోషిస్తుంది ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయమై మంచానికే పరిమితమైంది బాధిత కుటుంబ పరిస్థితిని తహసీల్దార్ ఎంపీడీవో స్థానిక సర్పంచ్ పరిశీలించారు. కుటుంబ



పరిస్థితిని తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేసి, అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అధికారుల సహాయం అందడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని, బాలికలకు విద్య, వసతి, జీవన భద్రత కల్పించేందుకు మరింత సహాయం అందించాలని వారు కోరారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో రాములు

రామన్నపేట: ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండలం నందు బుధవారం అందరు పంచాయతీ కార్యదర్శులకు మరియు వీబీజీ రాం జి సిబ్బందికి ఎంపీడీఓ రాములు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జల సిరి పనులు, వన మహోత్సవం, కూలీలు పనులకు హాజరు, ఇందిరమ్మ మస్టర్స్ పేమెంట్స్ పైన సమీక్ష చేసినారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు , ఏపీవో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## దొంగతనం కేసుల్లో ఇద్దరు నిందితులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా..

### - పోలీసు అధికారులు,సిబ్బందిని అభినందించిన... - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ఆగస్టు 12,(ప్రజా జ్యోతి ):

కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు వేర్వేరు దొంగతనం కేసుల్లో నిందితులకు నల్గొండ 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనం కేసులో సముద్రాల కృష్ణ, షేక్ టిప్పు సుల్తాన్‌లకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించగా, మరో కేసులో బీఎన్ఎస్ సెక్షన్ 305(బి) కింద సముద్రాల కృష్ణకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ పి. విష్ణుమూర్తి, ప్రస్తుత ఎస్ఐ కె. రాజీవ్ రెడ్డి, ఏపీపీ ఎన్. కృష్ణయ్యతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. నేరాలపై నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా పోలీసులు మరింత సమర్థంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు.



# మునిపంపుల హై స్కూల్ కు సౌండ్ సిస్టమ్ బహుకరణ

రామన్నపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండలం మునిపంపుల హై స్కూల్ కు సేవా భారతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మన్నే పద్మా రెడ్డి గారు బుధవారం రోజు 25 000=00 (ఇరవై ఐదు వేల రూపాయలు ) విలువైన మొబైల్ సౌండ్ సిస్టమ్ ను పాఠశాల విద్యా కార్యక్రమాల నిమిత్తం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో కూడా పాఠశాల కు సహాయ సహకారాలు అందిస్తానని 10 వ తరగతి లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందన పురస్కారాలను అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి ఉపాధ్యాయులు పాఠశాల తరపున సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ఎం దొడ్డి స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నత స్థానంలో ఉన్న పెద్దలు తాము చదువుకున్న పాఠశాల ఉన్నతికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మన్నే పద్మా రెడ్డిని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ ,పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునీత, గాదె పారిజాత, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

